INCE కోపరేటివ్ సొసైటీ సర్క్యులర్ నెం. 10/2025-26

# తేది 24-03-2026న ప్రతినిధులతో మహాజనసభ ! స్కూల్ ఆర్.డి 4.84 కోట్ల రూపాయలు చెల్లింపుకు ఏర్పాట్లు !!

గౌరవ సభ్యులారా ! **- INCE కోపరేటివ్ సొసైటీ**

మన సొసైటి 2025-26 సంవత్సరపు ద్వితీయార్థ మహాజన సభను తేది 24-3-2026న మంగళవారం సాయంత్రం 6:00 గంటలకు కళామేఘా కమ్యూనిటీ హాల్ (ఏసి), మేఘాద్రి పేట కోలని, విశాఖపట్టణంలో జరుపుటకు పాలకవర్గం నిర్ణయించింది.

**<u>మహజనసభ ఎజెండా :</u> 1) సంతాప తీర్మానం. 2) కార్యదర్శి నివేదిక. 3) 2026-27 ఆర్థిక సంవత్సరపు ప్రతిపాదిత, బడ్జెట్‌ను ఆమోదించుట. 4) ప్రమాద, ఆరోగ్య బీమా పథకాలు కొనసాగించుట. 5) డి.బి.ఎఫ్ పథకానికి చేయు సవరణలు ఆమోదించుట. 6) ఋణపరిమితి పెంపు. 7) వరుసగా మూడు మహాజన సభలకు హాజరు కాని వారి గురించి. 8) స్కూల్ ఆర్ డి పథకం కొనసాగించుట. 9) విద్యా ప్రోత్సాహక బహుమతులు కొనసాగించుట. 10) బకాయిదారులపై చర్యలు. 11) అధ్యక్షుని అనుమతితో ఇతరములు.**

మహజన సభకు ప్రతినిధులందరూ తమ బాధ్యతగా భావించి తప్పక హాజరు కావాలని కోరుతున్నాము. మహాజన సభ నివేదికను సభ్యులందరకూ ఆయా యూనిట్లు, సెంటర్లు / డిపార్టుమెంటులలో అందజేయడం జరుగుతుంది. నివేదికను చదివి పరిశీలించి ఏమైనా సలహాలు సూచనలు ఉన్నయెడల తేది 23-03-2026 లోగా సొసైటి కార్యాలయానికి వ్రాత పూర్వకంగా గాని, ఇమెయిల్ incecs@gmail.com ద్వారా గాని తెలియజేసిన యెడల వారికి మహజన సభలో వివరణ ఇచ్చుటకు వీలు కలుగుతుంది.

**స్కూల్ ఆర్.డి :** సొసైటి గత 33 సంవత్సరాలుగా సభ్యుల పిల్లల చదువులకు సహాయకారిగా స్కూల్ ఆర్.డి. పథకాన్ని అమలు జరుపుతున్నది. ఈ పథకంలో చేరిన వారికి 1 శాతం వడ్డీని అధికంగా చెల్లిస్తున్నది. సభ్యులు సంతకాలు చేసిన లిస్టులు ఇంకా సొసైటీకి చేరవలసి ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెచ్యూరిటీ అయిన ఆర్.డి పేమెంట్ ను తేది 12-03-2026 లోగా సభ్యుల ఖాతాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ పథకం యొక్క రికవరి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల జీతంతో మొదలయ్యి జనవరి నెల జీతం వరకు అనగా 10 నెలలు రికవరీ చేయుట జరుగుతుంది. దీనిపై 8 శాతం వడ్డీని కలిపి సభ్యుల ఖాతాలకు పంపిస్తున్నాము. సభ్యులు వారి యొక్క ఖాతాలను సరిచూసుకుని ఏమైనా తేడాలు ఉంటే సొసైటిని సంప్రదించగలరు.

ఈ పథకాన్ని రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా కొనసాగించాలని పాలకవర్గం నిర్ణయించింది. సభ్యులు కనీసం నెలకు రూ. 500/- నుండి రూ. 6,000/- లకు మించకుండా డిపాజిట్ చేసుకొనవచ్చును. ఈ పథకంలో ఇప్పటికే ఉన్నవారు కొనసాగుతారు. ఎవరైనా పథకంలో ఉన్న సభ్యులు విరమించు కోవాలనుకొనేవారు, కొత్తగా చేరాలనుకొనేవారు లేదా రికవరీ పెంచాలనుకొనేవారు లేదా తగ్గించుకోవాలనుకొనేవారు తేది 31-03-2026 లోగా సొసైటి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కోరుచున్నాము. దరఖాస్తు ఫారాలు పాలకవర్గ సభ్యులు, డెలిగేట్స్ మరియు సొసైటి ఆఫీస్ వద్ద అందుబాటులో ఉంటాయి.

**సొసైటి పురోగతికి సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలని మనవి చేసుకుంటున్నాము. ఈ సొసైటి మీది, నాది, మనది. దీనిని కాపాడుకొనే బాధ్యత మనందరిది.**

***అభినందనలతో....***

పాలకవర్గం తరపున

**యడ్ల అంజని రాజేష్,** కార్యదర్శి,

**INCE కోపరేటివ్ సొసైటీ**

విశాఖపట్నం

10-03-2026

INCE Co-Operative Society Circular No. 10/2025-26

## MAKE SUCCESS THE GENERAL BODY OF THE REPRESENTATIVES SCHEDULED ON 24-03-2026 ! MAKING ARRANGEMENTS FOR THE PAYMENT OF SCHOOL RD RS. 4.84 CRORE !!

Hon'ble Members ! **- INCE COOPERATIVE SOCIETY**

The Board of Management has decided to hold the second Bi-annual general body meeting of our society for the year 2025-26 on 24-3-2026 (Tuesday) evening at 6:00 PM at Kalamegha Community Hall (AC), Meghadri Peta colony, Visakhapatnam.

**AGENDA OF THE GENERAL BODY: 1) Condolence resolution. 2) Secretary's Report. 3) Approval of the proposed budget for the financial year 2026-27 4) Continuation of PA and Medical Claim insurance schemes. 5) To Approve the amendments to the DBF Scheme. 6) Enhancement of Loans. 7) About Representatives absent for three consecutive General Body Meetings. 8) Continuation of the School RD scheme. 9) Continuation of Educational Merit Scholarships. 10) Action on Defaulters. 11) Any Other Agenda with the permission of the Chair.**

We request that all the delegates with a responsibility attend the General Body meeting and make it a grand success. The report of the General body will be handed over to all the members in their respective units, centres/departments. After reading the report, if there are any suggestions, they may be communicated in writing to the society office or through email to incecs@gmail.com by 23-03-2026, so that it would be feasible to explain in the General body meeting.

School RD (SRD): This society has been running a school RD scheme for the last 33years to help children in their education. Those who join this scheme are being paid 1 percent higher interest. The SRD lists signed by the members have to reach the Society. We are making arrangements to send the RD payment that matures in the financial year to the member's accounts before 12-03-2026. The recovery of this scheme starts from the salary of the month of April every year and recovers up to the salary of the month of January, i.e. for 10 months. The amount will be credited to your accounts with 8 Percent interest rate. Members can check their accounts and contact the society if there are any differences.

The Board of Management has decided to continue this scheme in the next financial year as well. Members can deposit a minimum of Rs. 500/- per month and not more than Rs. 6,000/-. Those who are already in this scheme will continue. Any existing member wishing to withdraw from the scheme, join as a new member or increase or decrease the recovery is requested to inform the society office in writing by 31-03-2026. The application forms are available with the Board of Directors, delegates and the society office.

We request you to extend your cooperation by offering your valuable suggestions and advice for the progress of the Society. This Society belongs to you, to me, and to all of us. It is the collective responsibility of all members to protect and preserve it.

*With best Wishes..* ***On behalf of Board of Management***

Visakhapatnam
Date : 10-03-2026

**Y A RAJESH, Secretary,**
**INCE CO-OPERATIVE SOCIETY**